మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 14 సంచిక :16 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 21-06-2025 పేజీలు :8 వెల : 3 రూ


## ట్రంప్ ఆహ్వానం తిరస్కరించా




న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సున్నితంగా తిరస్కరించారు. ట్రంప్ ఆహ్వానం కంటే జగన్నాథుని జన్మస్థలమైన పూరీని దర్శించడానికే ఆయన తొలి ప్రాధాన్యం ఇచ్చారు. ఈ విషయాన్ని ప్రధాన మంత్రి స్వయంగా శుక్రవారంనాడు భువనేశ్వర్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో వెల్లడించారు. రూ.18,600 కోట్లు విలువైన 105 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. ఒడిశా విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. కొత్త రైళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, జగన్నాథుని జన్మస్థలానికి రావడం కోసం అమెరికాలో పర్యటించాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించినట్టు చెప్పారు.ఒడిసాలో తొలి బిజేపీ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకోవడాన్ని, సుపరిపాలన అదించడాన్ని ప్రధాని ఈ సందర్భంగా ప్రశంసించారు. జూన్ 20వ తేదీ ప్రత్యేకమైన రోజని, ఈరోజుతో బీజేపీ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుందని చెప్పారు. ప్రజాసేవ, ప్రజానమ్మకాన్ని ఏడాదిలో బీజేపీ ప్రభుత్వం పాదుకొలిపిందని అన్నారు. ఒడిశా ప్రజలు, ముఖ్యమంత్రి మోహన్ మాఝీ, ఆయన టీమ్ మొత్తానికి అభినందలు తెలియజేస్తున్నానని అన్నారు. 2024 జూన్‌లో ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆ రాష్ట్రంలో మోదీ పర్యటించడం ఇది ఆరోసారి.

## చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర-2025.



చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర-2025కు ఏపీ సర్కార్ శ్రీకారం చుట్టింది. ప్రపంచ రికార్డు సృష్టించేలా సాగరతీరంలో లక్షల మందితో యోగాసనాలు వేయించేందుకు రంగం సిద్ధమవుతోంది. 'యోగా ఫర్ వన్ ఎర్త్-వన్ హెల్త్' నినాదంతో నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు చంద్రబాబు. యోగాంధ్రతో రెండు గిన్నిస్ రికార్డుల కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. విశాఖలో 26 కిలోమీటర్ల పరిధిలో 3 లక్షల 19 వేల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేశామన్నారు. యోగా మన జీవితంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. భవిష్యత్తులో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ శిక్షణ, కోర్సులు నిర్వహించినున్నట్లు తెలిపారు.యోగా వేడుకల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ యోగా మ్యాట్, టీషర్టు

యోగా వేడుకల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ఒక మ్యాట్, టీషర్టులు ఇవ్వనున్నారు. ఇక యోగాడే నేపథ్యంలో విశాఖలో అణువణువు నిఘా పెట్టారు పోలీసులు. కమాండ్ కంట్రోల్ నుంచి నిరంతర పర్యవేక్షణ జరుగుతుంది. ప్రధాన వేదిక ఆర్కే బీచ్ రోడ్‌లో అదనపు భద్రత ఏర్పాటు చేశారు. 2వేలకు పైగా 2లో

## కంటతడి పెట్టిన ద్రౌపది ముర్ము



డెహ్రాడూన్: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వేదికపైనే భావోద్వేగానికి గురయ్యారు. కంట తడి పెట్టారు. రాష్ట్రపతి 67వ పుట్టినరోజు సందర్భంగా డెహ్రాడూన్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు అంధ విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ గీతాలు ఆలపించారు. ఈ క్రమంలోనే ద్రౌపది ముర్ము భావోద్వేగానికి లోనయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఉత్తరాఖండ్‌లో మూడు రోజుల పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి డెహ్రాడూన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విజువల్లీ హ్యాండీక్యాప్డ్ డిసేబిలిటీ (ఎన్ఐఈపీవీడీ)ని సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ, పిల్లలు ఎంతో అందంగా పాడుతుంటే భావోద్వేగానికి గురయ్యానని చెప్పారు.'కన్నీళ్లు ఆగలేదు. పిల్లలు చాలా చక్కగా పాడారు. ఇది వారి హృదయం లోతుల్లోంచి వచ్చిన పాట' అని అన్నారు.పుట్టుకతోనే వైకల్యంతో పుట్టిన వారిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని, వారిలో ఆత్మవిశ్వాసం నింపి ముందుకు తీసుకువెళ్తే ఒకనాటికి ఖచ్చితంగా వారు సక్సెస్ అవుతారని రాష్ట్రపతి అన్నారు. వైకల్యంతో ఉన్న పిల్లల సాధికారత, సమాన అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పథకాల రూపకల్పన జరుగుతోందని చెప్పారు. వైకల్యంతో పుట్టిన పిల్లల సాధికారత కోసం పని చేస్తున్న ఎన్ఐఈపీవీడీని అభినందించారు. ఉత్తరాఖండ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ గుర్మీత్ సింగ్ (రిటైర్డ్), ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## భద్రకాళీ టెంపుల్ ఎవరి సొత్తు..

### ఎమ్మెల్యేకు మంత్రి సురేఖ స్ట్రాంగ్ కౌంటర్

హైదరాబాద్: వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి మంత్రి కొండ సురేఖ కౌంటర్ ఇచ్చారు. చిట్ చాట్‌లో ఆమె మాట్లాడుతూ.. భద్రకాళీ టెంపుల్ ఎవరి సొత్తు కాదన్నారు. అయితే కొందరు తమ సొత్తు అన్నట్లుగా ఫీల్ అవుతున్నారని విమర్శలు చేశారు. నాయిని రాజేందర్ రెడ్డి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగమశాస్త్రం ప్రకారమే భద్రకాళి అమ్మవారికి బోనం సమర్పించాలని నిర్ణయం తీసుకున్నామని, అయితే అక్కడ యాటలు కోస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అమ్మవారు శాఖాహారి అని అందరికీ తెలుసని అన్నారు. అక్కడ ఏళ్లుగా పనిచేస్తున్న పూజార్ల అభిప్రాయం తీసుకున్నామని, బల్కంపేట దేవాలయం నుంచి బోనం తీసుకువెళ్లి భద్రకాళి అమ్మవారికి సమర్పిస్తామని స్పష్టం చేశారు.ఈ క్రమంలోనే ఎమ్మెల్యే కడియం శ్రీహరి నల్లికుట్ల మనిషి అని మంత్రి సురేఖ అన్నారు. నేను మంత్రిగా ఉంటే నా ముందు కూర్చోవడానికి నామోషీగా ఫీల్ అవుతున్నాడని..అందుకే నా మంత్రి పదవి పోతుందంటూ తప్పుడు ప్రచారం చేపిస్తున్నాడని మంత్రి సురేఖ మండిపడ్డారు. సీఎం దగ్గరకు, పొంగులేటి వద్దకు వెళ్లి నా మీద ఉన్నది లేనిది చెబుతున్నాడని మంత్రి ఫైర్ అయ్యారు. అదృష్టం ఉంది కాబట్టి నేను మంత్రి అయ్యాను.. ఆయనకు అదృష్టం ఉన్నప్పుడు ఆయన కూడా మంత్రి అయ్యాడని, అయితే.. నన్నుమంత్రి పదవి దిగిపోవాలని అనుకుంటే ఎలా? నా కూతురికి అదృష్టం లేదు కాబట్టి ఎమ్మెల్యే కాలేదు.. కడియం కూతురికి అదృష్టం ఉంది కాబట్టి ఎంపీ అయ్యింది.. అయితే, నేను ఆమె ఎంపీ పదవి తీయాలని అంటున్నానా? అని మంత్రి సురేఖ ప్రశ్నించారు.


## బనకచర్ల ప్రాజెక్ట్‌పై

### ఎమ్మెల్సీ కోదండరాం కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: తెలంగాణ ప్రయోజనాలను బచావత్ ట్రిబ్యునల్ విస్మరించిందని టీజేఎస్ చీఫ్, ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. బనకచర్ల ద్వారా రెండు వందల టీఎంసీలు మాత్రమే అని చెప్పినా.. 300 టీఎంసీలు తరలించుకెళ్లే అవకాశం ఉందని తెలిపారు. ఇవాళ(శుక్రవారం) టీజేఎస్ కార్యాలయంలో కోదండరాం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రయోజనాల కోసం రాష్ట్ర బీజేపీ నేతలు మౌనం వహిస్తున్నారని మండపడ్డారు ఎమ్మెల్సీ కోదండరాం. తెలంగాణ బీజేపీ నేతలు మాట్లాడకపోతే ఈ అన్యాయంలో 2లో

## వరంగల్ కోర్టుకు బాంబు బెదిరింపు.. పోలీసులు అలర్ట్

హనుమకొండ: వరంగల్ కోర్ట్ ప్రాంగణంలో బాంబు పెట్టినట్లు ఓ ఆగంతకుడు పోలీసులకు ఫోన్ చేసి బెదిరించాడు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. డయల్100 నెంబర్‌కి ఫోన్ చేసి చెప్పడంతో పోలీసులు వెంటనే అప్రమత్తం అయ్యారు. కోర్టు ప్రాంగణంలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో కోర్టు ప్రాంగణంలో పెట్టిన ఆరు డిటోనేటర్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.సకాలంలో పోలీసుల అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. కోర్ట్ పరిసరా ప్రాంతాలను పోలీసులు బాంబ్ స్క్వాడ్ సహాయంతో పరిశీలిస్తున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజలను కోర్టు ప్రాంగణం నుంచి దూరంగా పంపించి వేశారు. ఫోన్ ఎక్కడ నుంచి వచ్చింది.. ఎవరు చేశారనే విషయంపై పోలీసులు విచారణ చేస్తున్నారు.



# సంపాదకీయం

## విషం.. విషాదం.. గుణపాఠం

పాకిస్థాన్ నుంచి ఏం నేర్చుకోగలం? ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ప్రశ్నే అసంబద్ధంగా అనిపిస్తుంది! పహల్గాం దారుణం.. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ వ్యతిరేక ఉద్వేగాల్లో ఊగిపోవటమే ఎక్కువ కనపడుతోంది. ఉద్వేగాల్లో ఊగిపోతున్నప్పుడు తార్కిక ఆలోచన మందగిస్తుంది. గతం%-%వర్తమానం మధ్య సంబంధాలను పట్టించుకోలేం. దీర్ఘకాలిక దృష్టితో వ్యవహారాలను చూడలేం. నిలకడగా విషయాల లోతుల్లోకి వెళ్లలేం. ఇవన్నీ అవగాహనకు అడ్డంకులుగా నిలిచే మాట నిజమే! ఈ లోటుపాట్లు ఉన్నా ఉద్వేగభరిత వాతావరణం వాస్తవాల తీరంవైపు వెళ్లేందుకూ కొంత తోడ్పడుతుంది. దేశాల చరిత్రల నుంచి గుణపాఠాలు నేర్చుకునేలా చేస్తుంది. నియంతృత్వ రాజ్యం కిరాతకాల నుంచీ మతతత్వ ఉన్మాదాల నుంచీ, మైనారిటీల దారుణ అణచివేతల నుంచీ దూరంగా ఉందామనుకుంటే పాకిస్థాన్ నుంచి మనం నేర్చుకునేది చాలానే ఉంటుంది. మతం ఏదైనా కావచ్చు. దాన్ని రాజకీయ ప్రయోజనాలకూ, ప్రభుత్వ విధానాలకూ ఆధారం చేసుకుంటే జరిగే నష్టం భారీగా ఉంటుంది. మెజారిటీ మతోన్మాదంతో పౌరహక్కులు హరించుకుపోతాయి. మతంలో మంచిచెడులు ఉన్నాయని చెప్పటమే జాతి వ్యతిరేకత అయిపోతుంది. మతాన్ని వ్యతిరేకించటం దేశద్రోహంగా మారిపోతుంది. లౌకిక వాదం విదేశీ సిద్ధాంతంగా ముద్రపడుతుంది. పాశ్చాత్య వైపరీత్యంగా సామ్యవాద దృక్పథంపై వ్యతిరేక ప్రచారం జరుగుతుంది. స్వేచ్ఛా ఆలోచనలకూ, ప్రయోగాలకూ సంకెళ్లు పడతాయి. మొత్తంగా దేశమే ఆలోచనలపరంగా అధోగతి వైపుగా అడుగులు వేస్తుంది. మానవ మేధే సంకుచితమై పోతుంది. ఈ విపరిణామాలన్నిటికీ పాకిస్థాన్ ఎలా రంగస్థలంగా మారిపోయిందో వివరిస్తూ ఆ దేశానికే చెందిన ప్రముఖ పరిశోధకురాలు ఫరానాజ్ ఇస్పాహానీ అద్భుతమైన పుస్తకం రాశారు. పాకిస్థాన్ అంటే పవిత్రభూమి అనే అర్థమూ ఉంది. అట్లాంటి పవిత్రభూమిని మరింత పవిత్రంగా మారుస్తామనే లక్ష్యంతో మతతత్వవాదులు ఒడికట్టిన దారుణాలను 'ప్యూరిఫయింగ్ ద ల్యాండ్ ఆఫ్ ద ప్యూర్'లో లోతుగా విశ్లేషించారు. అమెరికాలోనూ నివసించి ఆ తర్వాత పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ తరపున ఒక దఫా నేషనల్ అసెంబ్లీకీ ఫరానాజ్ ఎన్నికయ్యారు. అయినా తాను ఒకనాడు ప్రాతినిధ్యం వహించిన పార్టీ తప్పిదాలనూ, వైఫల్యాలనూ, పరిమితులనూ నిశితంగా విమర్శించారు. ఇస్లామిక్ తీవ్రవాదానికి అల్పసంఖ్యాక వర్గాలు.. పాక్‌లోలాగా భారీగా బలి అవ్వటం ఎక్కడా జరగలేదు. 1947 నాటి భారత నాయకత్వం పాకిస్థాన్ ఒక రాజ్యంగా మనుగడ సాగిస్తుందని భావించలేదు. ఎప్పటికైనా అది భారత్‌లో మళ్లీ కలవక తప్పదనే ప్రకటనలు అప్పుడు చాలా వెలువడ్డాయి. వాటికి భిన్నంగా పాకిస్థాన్ ఇప్పటికీ ఒక రాజ్యంగా కొనసాగుతూ ఉండొచ్చు. కానీ ప్రజాస్వామ్యయుగంలో ఆధునిక విలువలపరంగా పాకిస్థాన్ విఫల దేశంగానే మిగిలిపోయింది. ఆధిపత్య వర్గాలు మతాన్ని ఆయుధంగా చేసుకుని అధికారాన్ని నిలుపుకొనే ప్రయత్నాల్లో ఆలోచనలూ, ప్రవర్తనలూ ఎంతటి విషతుల్యంగా మారిపోతాయనటానికి పాకిస్థాన్‌ను ఉదాహరణగా చెప్పుకొన్నా ఆ ప్రమాదం భారత్‌కు పూర్తిగా లేదనీ భరోసా ఇచ్చుకోలేం. మతంకోణంతో ఆలోచించటం ఇటీవల కాలంలో పెరిగిపోతోందని ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి. పాఠశాలలూ, కళాశాలల బోధనల్లో ఏకపక్ష చరిత్రలూ, వక్రీకరణలూ పెరిగిపోతున్నాయి. హిందూ%-%ముస్లిం సంస్కృతులూ పరస్పర విరుద్ధమైనవేనంటూ వ్యాఖ్యానాలూ, రెండిటి మధ్యా వెయ్యేళ్లకు పైగా సంఘర్షణలూ సాగుతున్నాయంటూ సూత్రీకరణలూ వెల్లువెత్తుతున్నాయి. హిందూ సంస్కృతికి అందరూ లోబడి మసలాలనే వాదనలూ బలపడుతున్నాయి. మతాలు మనుషులకు కొత్తకాదు. భిన్న దేవతారాధనలూ కొత్తకాదు. ఒక మత ఆధిపత్యానికి పెద్దపీట వేసే మతతత్వాలు మాత్రం కొత్తవైనవి. రాజకీయాలు, అధికార తాపత్రయాలు లేకుండా మతతత్వాలు ఊపిరిపోసుకోలేవు. అవి లేనిదే వాటిని ఆచరణలో పెట్టే శక్తులు వ్యవస్థీకృతంగా వ్యవహరించలేవు. 1949లో ప్రకటించిన రాజ్యాంగ లక్ష్యాల తీర్మానంతోనే పాకిస్థాన్‌లో మతతత్వ రాజకీయాలకు పునాది పడింది. ఇస్లామిక్ రాజ్యాన్ని ఏర్పాటుచేయటమే రాజ్యాంగ రచన లక్ష్యంగా ఆ తీర్మానం పేర్కొంది. దాన్ని పాక్ రాజ్యాంగ సభ ఆమోదించింది. పాకిస్థాన్ ఏర్పాటుకు కీలక సూత్రధారి అయిన జిన్నా అప్పటికే మరణించారు.

## చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర-2025.

సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేశారు. డ్రోన్లు, బాడీ వార్న్ కెమెరాలతో నిఘా పెట్టారు. కీలక రూట్లలో ఐదు కిలోమీటర్ల రేడియేషన్‌లో నో ఫ్లయింగ్ జోన్.. రెడ్ జోన్‌గా డిక్లేర్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి పన్నెండు వేల మంది సిబ్బంది సేవలు వినియోగించుకోనున్నారు. ప్రధాని మోదీ యోగాసనాలు వేసే వేదికను %ఎస్పీజీ+% తమ ఆధినంలోకి తీసుకుంది. వేదిక మొత్తం నిఘా నీడలో ఉండే ఏర్పాటుల చేశారు. ఎక్కడైనా చిన్న అనుమానం ఉన్న.. ట్రాఫిక్ జామ్ అయినా.. కమాన్ కంట్రోల్ నుంచి ఉన్నతాధికారులకు క్షణాల్లో సమాచారం అందెలా ఏర్పాట్లు చేసుకున్నారు.

## బనకచర్ల ప్రాజెక్ట్‌పై ఎమ్మెల్సీ కోదండరాం కీలక వ్యాఖ్యలు

వారికి వాటా ఉన్నట్లే అవుతుందని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు అన్యాయం జరిగితే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న తెలంగాణ ప్రాజెక్ట్‌లకు నీటి కేటాయింపులు చేయాలని అన్నారు. గోదావరిలో తెలంగాణ వాటాను కేంద్ర ప్రభుత్వం తేల్చాలని కోరారు ఎమ్మెల్సీ కోదండరాం.తెలంగాణ నీటి వాటా తేల్చాలి కానీ.. వెయ్యి టీఎంసీలు చాలనేది అ సందర్భపు మాటలని ఎమ్మెల్సీ కోదండరాం చెప్పారు. బనకచర్ల ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ముందు తెలంగాణకు ఉన్న నీటి హక్కులు కాపాడుకోవాలని సూచించారు. తర్వాత నీళ్లు ఎక్కడి నుంచి ఎక్కడకు తరలించాలనే టెక్నికల్ అంశాలు వస్తాయని చెప్పారు. ఐదేళ్లలో కాళేశ్వరం ద్వారా వంద టీఎంసీలు కూడా వినియోగించుకోలేదని అన్నారు. తుమ్మిడిహెట్టి కూడా కడతామని తనకు కేసీఆర్ గతంలో హామీ ఇచ్చారని కోదండరాం పేర్కొన్నారు.

## బబ్లు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పలకలు అందజేత



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం పెద్దమడూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి పానుగంటి గిరి విజయ వారి కుమారుడు బబ్లు పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పెద్దమడూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పలకలను అందజేయడం జరిగింది. వారితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాధవరం సుదర్శన్ రావు 66'వ జయంతి వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ (కుకట్పల్లి) :**తెలంగాణ ఉద్యమకారుడు కూకట్ పల్లీ ముద్దుబిడ్డ స్వర్గీయ మాధవరం సుదర్శన్ రావు 66'వ జయంతి సందర్భంగా వారి స్వగృహం నందు ఏర్పాటుచేసిన జయంతి వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని, సుదర్శన్ రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు, అనంతరం వారి కుమారుడుతో కలిసి కేక్ కట్ చేశారు, వారితో ఆనాడు గడిపిన అనేక జ్ఞాపకాలను మరియు పేద మధ్యతరగతి ప్రజల కోసం వారు పడే తాపత్రయం గురించి రాజేశ్వరరావు గుర్తుచేసుకొని స్మరించుకున్నారు.

## కేఎంసి లో మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ






**హనుమకొండ జూన్ 20 నమస్తే హైదరాబాద్** కాంగ్రెస్ పాలనలో వరంగల్ వైద్య హబ్ గా రూపుదిద్దుకుంటోందని, అన్ని రకాల సేవలతో ప్రత్యేకంగా నిలుస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం కాకతీయ మెడికల్ కళాశాలలో మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ ను స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. వైద్య విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితమవకుండా.. పరిశోధనలపై దృష్టిసారించేందుకు ఈ యూనిట్ దోహదం చేస్తుందని తెలిపారు. యూనిట్ ద్వారా పరిశోధనలు చేపడితే వైద్యశాస్త్ర పురోగతి మరింత సుసాధ్యం అవుతుందని ఎంపీ అన్నారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులకు ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కేఎంసి ప్రిన్సిపల్ రామ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## వెహికల్ చెకింగ్ నిర్వహించిన ఘట్కేసర్ పోలీసులు




**ఘట్కేసర్ జూన్ 20 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలోని శివ రెడ్డి గూడ చౌరస్తా వద్ద జనరల్ వెహికల్ చెకింగ్ నిర్వహించిన ఎస్ హెచ్ ఓ పరశురాం. పరశురాం మాట్లాడుతూ టూ వీలర్ ఫోర్ వీలర్ వాహనదారులు వారి యొక్క బండి పేపర్లను తమ వెంట ఉంచుకోవాలని, టూవీలర్ రహదారులు హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ వేసుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటించాలని, ఆర్టీవో రూల్స్ ప్రకారం నెంబర్ ప్లేట్లను ఉంచుకోవాలని, లేనియెడల వారిపై క్రిమినల్ కేసులు మరియు వాహనాలపై జరిమానా వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. అనేక మలుపులు..

హైదరాబాద్, జూన్ 20: ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజు రోజుకు కొత్త విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా మరో అంశం తెరపైకి వచ్చింది. 2023 నవంబర్‌లో ట్యాప్ చేసిన సమాచారం తప్ప.. మిగిలిన డేటాను మొత్తం ధ్వంసం చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. దీంతో 2023 నవంబర్‌లో ట్యాపింగ్‌కు గురైన నెంబర్లు ఉన్న వారిని మాత్రమే సిట్ అధికారులు విచారణకు పిలుస్తున్నారు. బాధితులుగా ఉన్న రాజకీయ నేతల వాంగ్మూలాలు నమోదు చేసి సాక్షిగా పెడుతున్నారు దర్యాప్తు అధికారులు. ఇదిలా ఉండగా.. తనను నియమించిన మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి ఆదేశాలతోనే పని చేశానని ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# పండ్లున్న చెట్టుకే రాళ్ల దెబ్బలు తగులుతాయి సద్దాం హుస్సేన్



**వేలేర్ జూన్ 20 నమస్తే హైదరాబాద్**
ఘనపూర్ నియోజక వర్గానికి కడియం శ్రీహరి 800 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు ఇది ఓర్వలేక ఆయన పైన ఇతర నియోజక వర్గాల నాయకులు ఆరోపణలు చేస్తు టార్గెట్ చేసి మాట్లాడుతున్నారు
వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ
ఏ పార్టీలో అయినా విమర్శలు ప్రతి విమర్శలు సహజం కానీ దీనిని పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ నాయకులు ట్రోల్ చేయడం సమంజసం కాదు అని అన్నారు
మొన్నా కెసిఆర్ కుమార్తె బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత కెసిఆర్ చుట్టూ దయ్యాలు అని మాట్లాడినప్పుడు ఎవరిని ఉద్దేశించి మాట్లాడారో పక్కన ఎవరు ఉంటారో బి ఆర్ ఎస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలి అని కడియం శ్రీహరి మీద వచ్చిన ఆరోపణలు కూడా అలాంటివే అని సద్దాం హుస్సేన్ అన్నారు.
కడియం శ్రీహరి స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలిచి మాట్లాడి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు వారిమీద నమ్మకంతో ఏఐసిసి పెద్దలు వారి కూతురు కడియం కావ్య వరంగల్ ఎంపీ టికెట్ ఇచ్చారు దాదాపు 2 లక్షల 50 వేయిల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ నాయకుల కృషితో విజయ దుందుభి మోగించారు అని తెలిపారు దేవాదుల సృష్టికర్త అయిన కడియం శ్రీహరి నియోజక వర్గంలో ప్రతి రోజు అధికారులతో, నాయకులతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తున్నారు నియోజక వర్గ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నారు అని సద్దాం హుస్సేన్ అన్నారు మీ నియోజక వర్గానికి ఎన్ని నిధులు మంజూరు చేశారు నియోజక వర్గ అభివృద్ధి ఎంత వరకు జరిగింది అనే అంశాలపైన దృష్టి పెట్టాలి అని కానీ వ్యక్తులను టార్గెట్ చేసి మాట్లాడడ మంచి పద్ధతి కాదు అని సద్దాం హుస్సేన్ హితవు పలికారు ఈ సమావేశంలో వేలేరు గ్రామ శాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి, పిన్నింటి తిరుపతి రెడ్డి, అక్కల శంకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు జెట్టి అరవింద్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, కూరపాటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# జాతి గర్వించే మహనీయులు బాబు జగ్జీవన్ రావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## 35 ఏండ్ల పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ
## మంద కృష్ణకు పద్మశ్రీ రావడం మాదిగ జాతికి గర్వకారణం
## పసునూరులో ఎమ్మెల్యే మందుల సామెల్, మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా మహనీయుల విగ్రహావిష్కరణ
## స్వాగతం పలికిన పసునూరు గ్రామ ప్రజలు
## ఆటపాటలతో ఉర్రూతలూగించిన బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న, గిద్ద గళం గిద్దే రామ నరసయ్య



**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జూన్ 20)** బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేర్లు వింటే కోట్లాదిమందికి ధైర్యం అని, ఆ మహనీయుల విగ్రహాలు చూస్తే చాలు ఎంతోమందికి భరోస అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, పద్మశ్రీ ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కళామండలి అధ్యక్షులు ఉత్సవాల కమిటీ ఫౌండర్ మరియు చైర్మన్ డాక్టర్ మల్లెపాక అనిల్ కుమార్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన మహనీయుల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలో ర్యాలీగా వెళ్లి జ్యోతి ప్రజ్వలన చేసి మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బాబు జగ్జీవన్ రామ్ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయులను అందరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. రాజ్యాంగాన్ని రచించి దేశానికి మార్గ నిర్దేశం చేసిన అంబేద్కర్ కళ సాకారానికి అందరు కృషి చేయాలన్నారు. ఆ మహనీయుల ఆశయాల 35 ఏళ్ల పోరాట ఫలితమే ఎస్సి వర్గీకరణ అని అన్నారు. భారతదేశం, ప్రజలు, భవిష్యత్తు తరాల కోసం రాజ్యాంగ నిర్మాతగా సామాజిక న్యాయం కోసం పోరాడినయోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన



కృషి త్యాగం అజరామరం అని అన్నారు. మాదిగ జాతి అస్తిత్వం కోసం, వృద్ధులు వికలాంగులు పిల్లలు సబ్బండ వర్గాల అభివృద్ధికి అశేష కృషిచేసిన మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ రావడం యావత్ మాదిగ జాతికి గర్వకారణం అని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ మన దేశానికి రాజ్యాంగం అంటే గుర్తొచ్చేది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఈ దేశానికి స్వాతంత్రం అంటే గుర్తొచ్చేది గాంధీ అని ఎవరి పాత్ర వాళ్లకు ఉన్నది అని చెప్పారు. ఈ దేశానికి సేవ చేసిన ప్రముఖుల్లో జ్యోతిరావు పూలే దంపతులు,బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. భారత రాజ్యాంగంలో జగ్జీవన్ రామ్ ప్రముఖమైన పాత్ర సుదీర్ఘ కాలమ్ పోషించి సేవ చేశారని అన్నారు. మనందరికీ చదువు అనే ఆయుధాన్ని అక్షరాన్ని ఇచ్చిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలను కూడా భవిష్యత్తు రోజుల్లో ప్రతి పల్లెలో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమాలను మందకృష్ణ మాదిగ ప్రజల ముందు వివరంగా చెప్పి ఎమ్మార్పీఎస్ ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా ప్రజాయుద్ధనౌక ఏపూరి సోమన్న, గిద్దె గళం రామనరసన్న ఆటపాటలతో ప్రజలను ఉర్రూతలుగించారు.ఈ కార్యక్రమంలో బహుజన యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న, వాగ్గేయకారుడు గిద్దె రామ నరసన్న, బహుజన సంఘర్షణ సమితి అధ్యక్షులు గందమల్ల యాదగిరి, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, చిన్న శ్రీరాములు, చిప్పల పల్లి మల్లేష్, శ్రీరాముల అయోధ్య, పాల్వాయి బాలయ్య, కొండగడుపుల శ్రీను, మల్లెపాక కిషోర్,ఏతాకుల రాజయ్య,తోడుసు లింగయ్య, బిక్కి శ్రీను, సోమన్న, బొజ్జ సైదులు, డాక్టర్ సైదులు, పంది శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు వివిధ మండలాల ఇన్చార్జులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు నీటి విషయంలో బీఆర్ఎస్ అన్యాయం: అద్దంకి దయాకర్

హైదరాబాద్: గోదావరి – బనకచర్లపై తమ ప్రభుత్వం తప్పు చేస్తున్నట్లుగా మాజీ మంత్రి హరీష్‌రావు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బేసిన్ల గురించి తెల్వదని హరీష్‌రావు విమర్శించడం తగదని అన్నారు. ఇవాళ(శుక్రవారం) మీడియాతో అద్దంకి దయాకర్ మాట్లాడారు. రాయలసీమని రతనాల సీమగా చేస్తామని మాజీ మంత్రి రోజా ఇంట్లో రొయ్యల పులుసు తిని కేసీఆర్ చెప్పలేదా అని ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో ఎల్బీ స్టేడియంలో సమావేశం పెట్టి ఉద్యమ కారులపై వైసీపీ అధినేత జగన్ రెడ్డి దాడి చేశారని... అలాంటి జగన్‌తో నీళ్ల కోసం కేసీఆర్ భేటీ కాలేదా అని నిలదీశారు అద్దంకి దయాకర్. బనకచర్లకు అనుమతి ఇప్పించే అవకాశాన్ని కల్పించింది హరీష్‌రావు కాదా అని అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్ట్‌లు పక్కకు పెట్టడానికి కారణం హరీష్‌రావునే అని ఆరోపించారు.

# అనాధాశ్రమానికి లక్ష రూపాయలు అందజేసిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్







**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు సమాజాభివృద్ధికి చేయగలిగినంత కృషి చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. మూసాపేట హెచ్పి రోడ్ లోని సాయి సేవా సంఘం ఆహ్వానం మేరకు అనాధ పిల్లల ఆశ్రమంలో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటలు, కళలు, వివిధ నృత్యాల్లో తమ ప్రతిభ పాటవాలను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ చిన్నారుల క్రమశిక్షణ అహుతులను విశేషంగా ఆకట్టుకుంది. సాయి సేవా సంఘం చిన్నారులను తీర్చిదిద్దుతున్న విధానాన్ని బండి రమేష్ అభినందించారు. అనాధ పిల్లల పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ పరిస్థితులపై చెల్లించిన రమేష్ తనవంతుగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అప్పటికప్పుడే ప్రకటించారు. దీనిపై ఆశ్రమ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. వారు బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘ ప్రతినిధులు ప్రదీప్, అరుణ, సుశీల, నాయకులు లక్ష్మయ్య, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# జన్ శిక్షణ సంస్థన్ రంగా రెడ్డి జిల్లా ఆధ్వర్యంలో లో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు.

**నమస్తే హైదరాబాద్ శేరిలింగంపల్లి న్యూస్ :** శేరిలింగంపల్లి లో ని%జ% తారానగర్ మహిళా భవన్ లో జన శిక్షణ సంస్థాన్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో 40 మంది మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఈరోజు సంస్థ డైరెక్టర్ శ్రీ రామ మోహన్ గారు ప్రారంభించారు. మహిళలంతా స్వయం కృషితో ఆర్థికంగా నిలదొక్కుకోవాలని మహిళలను ఉద్దేశించి ప్రశాంగించారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రామ్ ఆఫీసర్ స్వప్న గారు, వార్డ్ మెంబెర్ కవిత గారు, ట్రైనింగ్ ఇన్స్ట్రక్టర్ విజయ లక్ష్మి గారు మరియు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# పోచారం మున్సిపాలిటీ కాచువాని సింగారంలో నీటి కటకట



పోచారం జూన్ 20 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని కాచువాని సింగారంలోనీ మహేశ్వరం కాలనీలో ఆరు నెలలుగా నీటి కటకట తో ప్రజలు అల్లాడిపోతున్నారు. బిజెపి సీనియర్ నాయకుడు ప్రభంజన్ గౌడ్ ఆధ్వర్యంలో కాచువానీ సింగారం లోని అంబేద్కర్ కూడలి వద్ద ఉన్న రోడ్డుపై ధర్నా నిర్వహించడం జరిగింది. ప్రభంజన్ గౌడ్ మాట్లాడుతూ హెచ్ఎండిఏ లేఅవుట్ ప్లాట్ల యజమానులు ఇష్టానుసారంగా బోర్లు వేయడంతో భూగర్భంలో నీటి ఎద్దటి ఏర్పడింది. మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి మా కాలనీకి నీరు అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కాలనీవాసులు, బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకాష్ ఎడ్యుకేషన్ సెంటర్ సీఎంఎస్ కాలేజ్ ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : చందానగర్ డివిజన్ పరిధిలోని తారనగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆకాష్ ఎడ్యుకేషన్ సెంటర్ సీఎంఎస్ కాలేజ్ నూతన బ్రాంచ్ ను శుక్రవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తార నగర్ లో ఆకాష్ ఎడ్యుకేషన్ సెంటర్ సిఎంఎస్ కాలేజ్ నూతన బ్రాంచ్ ను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం , ఇక్కడి పరిసర ప్రాంత విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఆకాష్ సిఎంఎస్ విద్యాసంస్థలు అగ్రగామిగా ఉన్నాయి అని విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి దోహదపడుతుంది అని , మెడికల్ (నీట్) ,ఇంజనీరింగ్ (జేఈఈ ) ప్రవేశ పరీక్షల కోసం పోటీ పడే విద్యార్థులకు ఇక్కడ విద్య బోధన ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. విద్యార్థులు జీవితంలో గొప్ప గొప్ప లక్ష్యాలు పెట్టుకొని వాటిని సాధించే క్రమంలో నడవాలని పట్టుదల, మంచి క్రమశిక్షణ, కఠోర శ్రమ తో పట్టుదలతో అనుకున్న లక్ష్యం చేరుకునేవరకు విశ్రమించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ దక్షిణ ఆపరేషన్ హెడ్ నిశాంత్ శ్రీవత్సవ, చీఫ్ అకడమిక్ బిజినెస్ హెడ్ అమిత్ కుమార్ ఉరిటి , సిఎంఎస్ కాలేజ్ చైర్మన్ చంద్రశేఖర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్ , నాగరాజు, మల్లేష్ యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, శశాంక్, పవన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి నగర్ కాలనీలో మొక్కలు నాటిన మాజీ కార్పొరేటర్



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 100 రోజుల కార్యాచరణ వనమహోత్సవం లో భాగంగా 25వ డివిజన్ శ్రీ సాయినగర్ కాలనిలో శుక్రవారం మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమం లో కాలని అధ్యక్షులు రవీందర్ చారీ కాలనీ వాసులు మున్సిపల్ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ నగర్ మరియు గాంధీ నగర్ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ మరియు గాంధీ నగర్ కాలనీలలో డ్రైనేజీ, రోడ్లు మరియు పారిశుధ్యనికి సంబంధించిన సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి కాలనీలలో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించడం జరిగింది. గాంధీ నగర్ కాలనీ వద్ద డ్రైనేజీ పుడుకుపోయి నిండిపోవడంతో జి.ఎచ్.ఎం.సి ఎయిర్ టెక్ యంత్రం సహాయంతో పూడికను క్లియర్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ప్రధానంగా ఉన్న డ్రైనేజ్ సమస్యను అతిత్వరలో పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కాలనీ లోని డ్రైనేజ్ లైన్స్ కు సంబంధించి అవసమైన బడ్జెట్ ను ఎస్టీమషన్ వేసి ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొన్ని చోట్ల పెండింగ్ ఉన్న సీసీ రోడ్లను కూడా నిర్మిస్తామని తెలియచేసారు. కాలనీలో పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉందని, చెత్తను రోడ్ల మీద లేదా బిల్డింగ్ ల మధ్యలో వేయడం వల్ల మీరు మీ పిల్లలు రోగాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి మీరందరు మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్తా మరియు పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలను కోరారు. జి.ఎచ్.ఎం.సి సిబ్బంది మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. అలాగే



మీ ఇంటికి వచ్చి సేవలందించే పారిశుధ్య, ఎంటమాలజి మరియు వైద్య శాఖలకు సంబంధించిన సిబ్బందికి ప్రజలందరూ సహకరించి వారి సూచనలు పాటిస్తూ రోగాలకు దూరంగా ఉండాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, భాస్కర్, పోశెట్టిగౌడ్, మల్లేష్, ప్రభాకర్, మల్లేష్, సదానంద్ గౌడ్, నరసింహులు, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, ఖలీమ్, సంతోష్ బిరాదర్, రవీందర్, శ్రీను, కుమార్, సత్తిబాబు, మధులత, యస్మిన్, ఎస్.ఆర్.పి నాగేశ్వర్ నాయక్, సూపర్వైజర్ శివ, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు కేటాయించినా రంగధాముని చెరువు అభివృద్ధి లో జాప్యం ఎందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): శుక్రవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలాజీ నగర్ డివిజన్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావుతో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా కాముని చెరువు సుందరీకరణ పనులను స్వయంగా పరిశీలించి అవసరమైతే హౌసింగ్ బోర్డ్ స్థలాన్ని సేకరించి అత్యంత సుంద రీకరణంగా తీర్చిదిద్దాలని కబ్జా అవుతున్న స్థలాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే బతుకమ్మ కుంటలు కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం రంగదాముని (ఐడియల్) చెరువు





వద్ద ఆ ప్రాంతాన్ని అంతటినీ పరిశీలించి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 19 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి సుందరీకరణ పనులు చేపట్టామని ఇందులో భాగంగానే ఇప్పటికే అత్యంత సుందరంగా కొంత ప్రాంతాన్ని తీర్చిదిద్దామని దాన్ని కూడా కనీసం పట్టించుకున్న పాపాన పోవట్లేదని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మిగిలిన అసంపూర్తిగా ఉన్న పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని, ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వెంటనే పనులు పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. అనంతరం వివేక్ నగర్ లోని కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన అసోసియేషన్ సభ్యులు, అధికారుల సమీక్ష సమావేశంలో అసోసియేషన్ సభ్యుల అందించిన వినతి పత్రాలు స్వీకరించి వారి సమస్యలను సంబంధిత అధికారులకు అందించారు. శక్తి నగర్, హబీబ్ నగర్, రోడ్ నెంబర్ వన్ వద్ద త్వరలోనే డ్రైనేజ్ సమస్య పూర్తి చేస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు సేవాలాల్ నగర్ లోని సిసి రోడ్డు పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ నేపధ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బాలాజీ నగర్ లో నూతన ధోబీ ఘాట్ కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని,అలాగే వీధిలైట్లు ఒక నెల రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని అన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ సభ్యులు ఇచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని నిధులు కొరత ఉంటే తనకు తెలపాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాలు బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ ,అన్ని విభాగాల అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ఘట్కేసర్ జూన్ 20(నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శనివారం (21.06.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, యమనంపేట, ఇస్మాయిల్ ఖాన్ గూడ , మధ్యాహ్నం 14.30 నుండి 17.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఔషపూర్. మధ్యాహ్నం1630 నుండి 1700 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ప్రశాంత్ నగర్ కాలనీ ఇన్ ఎన్ ఎఫ్ సి, ఘనపూర్.పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం (21.06.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 1300 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, మినీ సింగపూర్, మోడీ బిల్డర్, వైభవ్ కాలనీ, పోచారం అగ్రికల్చర్ ఏరియా, ఏవి కన్స్ట్రక్షన్స్, అగపే ఆర్ఫనేజ్. ఉదయం 11.00 నుండి 11.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, సాయి హిల్స్, పి ఎన్ టి కాలనీ, శ్రీనివాస నగర్, వినాయక నగర్, సంపూర్ణ కాలనీ మెయిన్ రోడ్డు, సాయిరాం నగర్ కాలనీ, క్రాంతి కాలనీ, గ్రీన్ ల్యాండ్స్ కాలనీ, పంచవతి కాలనీ రోడ్ నెంబర్ 1,2,3, విహారిక కాలనీ రోడ్ 1,2,3,4,5, కాకతీయ నగర్ కాలనీ, ధరణి కాలనీ. మధ్యాహ్నం 1200 నుండి 1300 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, వేస్ట్ కమలానగర్, విశ్వం విహార్, సుమా రెసిడెన్సి, గురు ఎన్క్లేవ్, భగత్ సింగ్ నగర్, అయోధ్య కాలనీ, ఎస్సీ కాలనీ, సాయి నగర్ ఈస్ట్, బాపూజీ నగర్, అరుణోదయ కాలనీ, మధ్యాహ్నం1400 నుండి 1700 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతలు ఇన్ఫోసిస్ హాస్టల్, శరణ్య హిల్స్, పోచారం విలేజ్, అన్నా నగర్, డాక్టర్స్ కాలనీ, విజయ్ సాయి ఎంక్లేవ్, విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.శుక్రవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీలో హెచ్ఎండిఏ నిధుల ద్వారా రూ. 4 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన , అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని , నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ ఏఈ క్రాంతికిరణ్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్ యాదవ్, హాల్ కాలనీ సొసైటీ ప్రెసిడెంట్ పరశురామ్, జనరల్ సెక్రటరీ సిద్దయ్య, శంకర్, నరేంద్ర, కిషోర్ సుబ్బారెడ్డి, లింగారెడ్డి, మల్లేష్ యాదవ్, పవన్, శశాంక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మడిపెల్లి గ్రామంలో 10 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

### గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





నమస్తే హైదరాబాద్ :
మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండలంలోని మడిపెల్లి గ్రామంలో, %జ==% నిధుల ద్వారా మంజూరైన ?10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే సీసీ రోడ్డు మరియు సీసీ డ్రెయిన్ పనుల ప్రారంభానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభివృద్ధి పనుల ప్రారంభంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూగ్రామాల అభివృద్ధికి బేసిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అత్యంత అవసరం. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు మెరుగైతేనే ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుంది. మడిపెల్లిలో చేపట్టబోయే ఈ సీసీ రోడ్డు మరియు డ్రెయిన్ పనులు గ్రామ ప్రజలకు చాలా ఉపయోగపడతాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో గ్రామాల్లో మౌలిక వసతులు అందిస్తూ, పల్లెలను ప్రగతిపథంలోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా కృషి చేస్తాను, అని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు



ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేస్తూ, అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషిని కొనియాడారు.ఈ శంకుస్థాపన కార్యక్రమం మడిపెల్లి గ్రామ అభివృద్ధికి మార్గదిశగా నిలిచింది

## పశువులకు మెరుగైన వైద్య సేవల కొరకు ప్రణాళికలు..

### ఏడిఏ డాక్టర్ కె.బ్రహ్మయ్య



నమస్తే హైదరాబాద్ : నాగ బ్రహ్మం,వివి పాలెం ఏరియా పశువైద్య శాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.బ్రహ్మయ్య బదిలీలో భాగంగా బాపట్ల జిల్లా అద్దంకి ఏడి ఏ ఇటీవల బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'తాను లింగసముద్రం, వివి పాలెం మండలాలకు గతంలో ఏడి ఏ గా పనిచేసానని చెప్పారు. పశుపోశకుకులకు పశువైద్య సేవలు సిబ్బంది ద్వారా వారికీ చేరువచేస్తానని తెలిపారు. గోకులం షెడ్డులు, పశుగ్రాస ల సాగు, పశువులకు అంటువ్యాధులు రాకుండా ముందస్తు టీకాలు చేయించి, పశుపోశకులకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## తొర్రురు మండలంలోని గుర్తురు గ్రామంలో 10 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

### ప్రతి పల్లెల్లో అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తున్నాం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





నమస్తే హైదరాబాద్ :
మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండలంలోని గుర్తురు గ్రామంలో, సీఆర్ఆర్ నిధుల ద్వారా మంజూరైన ?10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే సీసీ రోడ్డు మరియు సీసీ డ్రెయిన్ పనుల ప్రారంభానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ఘనంగా నిర్వహించారు..
ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అధికారులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. గ్రామం అభివృద్ధి బాటలోకి అడుగుపెడుతుండటంతో ప్రజల్లో ఆనందం నెలకొంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుర్తురు గ్రామ ప్రజలకు సీసీ రహదారి, డ్రెయిన్ అవసరం ఎంతో కీలకం. వర్షాకాలంలో కలిగే ఇబ్బందులు, దారుల దుస్థితిని దృష్టిలో పెట్టుకొని, ఈ పనులకు నిధులు మంజూరు చేయించాం. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శనంలో గ్రామీణ తెలంగాణను అభివృద్ధి బాటలోకి తీసుకువస్తున్నాం. పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను,అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.గ్రామ ప్రజలు ఈ శంకుస్థాపనపై హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమం గ్రామం రోడ్డుమీదకు కాదు, అభివృద్ధి మార్గంపైకి ప్రవేశించిన దిశగా గ్రామస్థులు హర్ష భావన వ్యక్తం చేశారు

## ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత కంచర్ల రామయ్య మృతి శోచనీయం..

### మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు

నమస్తే హైదరాబాద్ : ,ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత కంచర్ల రామయ్య పార్థివదేహానికి మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు శుక్రవారం నివాళులను అర్పించారు . రామయ్య తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. రామయ్య కుమారులైన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను, డాక్టర్ శ్రీనివాస్ ను ఓదార్చారు. ఆయన మరణం తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలోపర్చూరు ఎమ్మెల్యే ఏల్చూరి సాంబశివరావు, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు,టిడిపి నాయకులు దామచర్ల పూర్ణచందర్రావు,మాజీ జడ్పీ చైర్ పర్సన్ ఈదరహరిబాబు, ఆర్థిక జోనల్ చైర్మన్ పిఎస్ మునిరత్నం నాయుడు, ఆయా రాజకీయపార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



నమస్తే హైదరాబాద్ : పెద్దవడుగూరు, పామిడి, గుత్తి,మండలంలో రోడ్డు రవాణా భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం వాహనదారులకు పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రహదారి భద్రతా నియమాలు తప్పక పాటించాలని,గుంతకల్ ఆర్టీవో రాజబాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధన పై అవగాహన లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. ఫోర్ వీలర్ వాహనాలు కూడా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడపడం నేరమని, అలాగే మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం అని తెలిపారు. 18 సంవత్సరాలు దాటిన వారంతా చట్టపరంగా మోటర్ లైసెన్స్ తీసుకోవాలన్నారు. డ్రైవింగ్ వ్యక్తిగత అనుభవంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. వాహనాలు కండిషన్లో ఉండకపోవడం, అతివేగం,డ్రైవర్ల నిర్లక్ష్యం, అవగాహన లోపంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని చెప్పారు. ప్రయాణంలో మొబైల్ వాడకం, మద్యం సేవించి వాహనాలు అతివేగం నడపడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతు న్నాయి అని తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో క్రమశిక్షణతో వాహ నాలు నడపాలని తద్వారా ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా చూసుకోవాలని తెలియజేశారు

## కన్నా చేతుల మీదగా ట్యాబ్స్ పంపిణీ :





నమస్తే హైదరాబాద్ : సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ కన్నా కార్యాలయం లో సత్తనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ సమక్షంలో మెప్మా ఆర్పీ లకు గాలక్సీ ఏ నైన్ ం టాబ్స్ 33 మంది కి కన్నా చేతుల మీదగా ఇచ్చారు అదే విధంగా డిజి లక్ష్మి లకు 25 మంది కి ఫింగర్ స్కానర్ లు అందించడం జరిగిందిఈ కార్యక్రమం లో నియోజకవర్గ నాయకులు దరువురి నాగేశ్వరరావు వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అర్ధవీడు మండలం. దొనకొండ సమీపంలో పెద్దపులి కలకలం...



నమస్తే హైదరాబాద్ :
మీఆవుపై దాడి చేసి అడవిలోకి వెళ్లిపోయిన పులి...
పులి కదలికలపై నిఘా పెట్టిన అటవీశాఖ అధికారులు...

## మార్కాపురంలో ఘనంగా రెవెన్యూ దినోత్సవం

నమస్తే హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెవెన్యూ దినోత్సవాన్ని మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లో మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ నేతృత్వంలో రెవెన్యూ ఉద్యోగులతో కూడిన ర్యాలీ సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభమై గడియార స్థంభం వరకు కొనసాగింది. డివిజన్ లోని అన్ని మండలాల రెవిన్యూ సిబ్బంది మానవహారం నిర్వహించారు "రెవెన్యూ సేవ అంటే రైతులకు సేవ" అనే నినాదంతో, శ్లోకాలతో కూడిన ప్లకార్డులు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం రెవిన్యూ డిపార్ట్మెంట్ లో వివిధ హెూదాలలో పనిచేసి పదవివిరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం, మరియు రెవిన్యూ పుస్తక ప్రదర్శనలతో కార్యక్రమం ఉత్సాహంగా, ఆహ్లాదకరం గా సాగింది. ప్రజల్లో రెవెన్యూ వ్యవస్థపై అవగాహన పెంచడమే కాకుండా రెవిన్యూ డిపార్ట్మెంట్ పైన నమ్మకమే లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ లోని అన్ని మండలాల తాసిల్దార్లు, ఉప తాసి ల్దార్లు,కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సహాయకులు పాల్గొన్నారు...

## నేడు పలు గ్రామాలకు కరెంటు బంద్ ఏఈ రామకృష్ణ



:నమస్తే హైదరాబాద్ : : పెదకూరపాడు విద్యుత్ శాఖ సెక్షన్ కింద ఉన్న పెదకూరపాడు లోని విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల లగడపాడు, కన్నెగండ్ల, గారపాడు, హుస్సేనగరం, బుచ్చయ్యపాలెం, రామాపురం, గుజ్జర్ల పూడి, రామచంద్రపురం, గ్రామాలకు విద్యుత్ ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు బంద్ చేస్తున్నట్లు పెదకూరపాడు మండల విద్యుత్ ఏ ఈ రామకృష్ణ శుక్రవారం తెలిపారు ఈ గ్రామాలలో కొత్త కరెంటు స్తంభాలు, విద్యుత్ లైన్ మరమ్మత్తులు చేయటం వల్ల విద్యుత్ బంద్ చేయటం జరుగుతుందని ప్రజలు సహకరించాలని ఏఈ తెలిపారు

## కోదాడలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జన్మదిన వేడుకలు



నమస్తే హైదరాబాద్ : అభివృద్ధి ఆశయంగా కోదాడ, హుజూర్ నగర్ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కోదాడలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కారింగుల అంజి గౌడ్ పాల్గొని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, వేలకోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గన్నీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో కందుల కోటేశ్వరరావు, రావెళ్ల కృష్ణారావు, విద్యాసాగర్, నల్లజాల శ్రీనివాసరావు, కొనతం శ్రీనివాసరెడ్డి, బాగ్దాద్, యాదగిరి, వంటిపుల్లి శ్రీను రమ, నెమ్మది దేవమని, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరులో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్

నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల,చిలుకూరు గ్రామంలో మన ప్రియతమ నాయకుడు నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు శ్రీ నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా ఉదయం 10 గంటలకు చిలుకూరులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపినారు. ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, అదేవిధంగా మండల పార్టీ నాయకులు,గ్రామ పార్టీ నాయకులు, ప్రజలు, ఎన్ ఎస్ యు ఐ ఐ,ఎన్ టి యు సి కిసాన్ సెల్ నాయకులు,రైతు సోదరులు,ప్రజలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఎంతో చక్కగా విజయవంతం చేయడం జరిగింది.




## రామయ్య కు నివాళులు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



నమస్తే హైదరాబాద్ : శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలోని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య భౌతిక ఖాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు..ఎల్ శ్రీకాంత్ ను ఆయన పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, తిరివీధి ప్రసాద్, దావులూరి దేవకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మాతృమూర్తిని కోల్పోవడం భాదాకరం.

### కన్నతల్లిని కోల్పోవడమంటే సర్వం కోల్పోవడమే. తల్లిలేని లోటు తీర్చలేనిది. కుక్కడపు కోటమ్మ చిన్న ఖర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్.



నమస్తే హైదరాబాద్ : గుడిబండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి కుక్కడపు ఖాజా గారి మాతృమూర్తి కుక్కడపు కోటమ్మ గారు మరణించగా ఈ రోజు వారి చిన్న ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ గారు కోటమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కోటమ్మ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని, పార్టీ పరంగా వ్యక్తిగతంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ముత్తవరపు రమేష్, కూచిపూడి మాజీ సర్పంచ్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మాజీ మండల కో అప్షన్ సభ్యులు షేక్ ఉద్దండు, మండల యూత్ ఉపాధ్యక్షులు అంబడిపూడి రవి కుమార్, యరగాని శ్రీను, కుక్కడపు ఖాజా, కాకుమాను కోటిరెడ్డి, షేక్ రఫీ, కిరణ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి మాగుంటశ్రీనివాసులురెడ్డికు యువ గళం పుస్తకం అంద జేత.. మంత్రి నారా లోకేష్



నమస్తే హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా యువతను భాగస్వామ్యం చేస్తూ 226 రోజుల పాటు 3,312 కి.మీల మేర చేపట్టిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డికి విద్య,ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అందజేశారు.

## యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం! ఏం ఎల్ ఏ కావ్య కృష్ణారెడ్డి



నమస్తే హైదరాబాద్ : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మినీ స్టేడియంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉదయం 6 గంటలకు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఏం ఎల్ ఏ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి ప్రధాత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగే యోగాడే కార్యక్రమానికి విశాఖపట్నానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ రానున్నారని తెలిపారు. కావలి ప్రాంతంలో జరిగే ఈ యోగా దేను విజయవంతం చేద్దామని, ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ యోగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. యోగాతో శారీరక దృఢత్వం, మానసిక వికాసం, శరీర పరిపుష్టిత కలగడమే కాకుండా మానసిక ఒత్తిడి నుంచి త్వరితిగతిన బయట పడే ఒక గొప్ప విద్య అని అన్నారు. రోజుకి 30 నిమిషాల పాటు మనందరం యోగా చేయగలిగితే సగం జబ్బులు మనకి తగ్గుతాయని చరిత్ర చెబుతుందని, అందుకనే మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఈరోజు యోగాని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఇంటింట యోగా అనేది నిర్వహించాలని, ప్రజలు ప్రశాంతంగా జీవించాలని, ఆరోగ్యవంతులుగా జీవించాలని, మానసిక ఒత్తిడికి లోను కాకుండా సుఖంగా జీవించడం కొరకు యోగా ఒక వైద్యంగా భావించారని తెలిపారు. కావలిలో నిర్వహించే యోగలో నియోజకవర్గ ప్రజలు, ఉద్యోగస్తులు, రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఉస్మానియా మస్జిద్ లోప్రత్యేక ప్రార్థనలు

### మంత్రి ఉత్తమ్ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ప్రార్థనలు.

నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మాత్యులు అభివృద్ధి ప్రదాత కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన శుభ సందర్భంగా డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఉస్మానియా మస్జీద్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు శుక్రవారం నాడు హుజూర్ నగర్ లోని ఉస్మానియా మస్జిద్ లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మంత్రి ఉత్తమ్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతోసుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజా ప్రభుత్వంలో మరింత ప్రజాసేవ చేయాలని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని అల్లాహ్ ను ప్రార్థించారు. ఫోన్ చేసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ షేక్ సైదా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు హాజీ



మహమ్మద్, అబ్దుల్ మజీద్, షేక్ బిక్కన్, షేక్ ఖాదర్ సాబ్, షేక్ రాజా అలీ బాబా, ఎండి ఇబ్రహీం, షేక్ జానీ పాషా, ఎండి జానీ మియా, షేక్ సుభాని,షేక్ నాగుల్ మీరా, ఎండి సిరాజ్, ఎండి జానీ తదితరులు పాల్గొన్నారు.

## మోతె మండలం సిరికొండ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు.





నమస్తే హైదరాబాద్ : మోతె మండలం సిరికొండ గ్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మన ప్రియతమ అభిమాన నాయకులు అభివృద్ధి ప్రధాతలు రాష్ట్ర భారీ నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు గౌ.శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను సిరికొండ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి గారు విచ్చేసి కేక్ కట్ చేసి – పండ్లు పంపిణీ చేస్తూ ఆనందోత్సాహంగా వేడుకలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి గారు మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకులు, పాల్గొన్నారు.

## 500 మందికి అన్నదాన కార్యక్రమం

నమస్తే హైదరాబాద్ : నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు , ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శివరాం అభిమానులు పట్టణంలోని అన్న క్యాంటీన్ లో 500 మందికి ఉచితంగా స్వీట్లు , భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , ప్రముఖ కాంట్రాక్టర్ రావూరి రామకోటయ్య , బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు , తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ , నెల్లూరు జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు చుండూరి శ్రీనివాసులు , కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ దివి శ్రీధర్ బాబు , ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శులు



దువ్వూరి రమేష్ చంద్ర , గౌడపేరు ప్రసాద్ రావు , కసుకుర్తి నవరత్నం , కట్టా శ్రీనివాసులు , కందుకూరు పట్టణ బిసి సెల్ అధ్యక్షులు ముచ్చు వేణు , బెల్లం రామ్ లాల్ , మధిర మధు , వేముల ప్రసాద్ , ఉన్నం వీరస్వామి , మేడా మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జన్మదిన వేడుకలు

### కోదాడలో అంబరాలను అంటిన సంబరాలు రోగులకు పండ్లు పంపిణీలు





నమస్తే హైదరాబాద్ : అభివృద్ధి ఆశయంగా కోదాడ, హుజూర్ నగర్ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కోదాడలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కారింగుల అంజి గౌడ్ పాల్గొని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, వేలకోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గన్నీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కందుల కోటేశ్వరరావు, రావెళ్ల కృష్ణారావు, విద్యాసాగర్, నల్లజాల శ్రీనివాసరావు, కొనతం శ్రీనివాసరెడ్డి, బాగ్దాద్, యాదగిరి, వంటిపుల్లి శ్రీను రమ, నెమ్మది దేవమని, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అయేషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం జెర్రీపోతుల గూడెం గ్రామ ప్రాథమిక పాఠశాల మండల స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైనా సందర్బంగా కలెక్టర్ గారి చేతులమీదీగ అవార్డు పొందిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కీలిశెట్టి నాగేశ్వరరావు గారికి మరియు పాఠశాల ఉపాధ్యాయులు అంకటి మల్లేశ్వరరావు , సురేష్ గోపిరెడ్డి శైలజ, పుల్లారావు, ఈశ్వరి,మేడమ్మి ఆయేష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇమ్రాన్ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ మండలంలో మన పాఠశాలకు ఉత్తమ అవార్డు రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా జెర్రీపోతులగూడెం ప్రాథమిక పాఠశాల పేరు పొందాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గండు సుజాత గ్రామ కార్యదర్శి రెడ్డిపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ఎంసి మాజీ చైర్మన్ షరీఫ్ కోటయ్య విలాసకవి నిర్మల, షేక్ గౌసియా బేగం,నాగులపాష, మద్ది ప్రభాకర్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## శేఖర్ కమ్ముల 'కుబేర'లో ఆ టాలీవుడ్ స్టార్ హీరో నటించాల్సిందా?

సాధారణంగా శేఖర్ కమ్ముల సినిమాల్లో స్టార్ హీరోలు, హీరోయిన్లు కనిపించరు. భారీ ఎలివేషన్లు, యాక్షన్ సీక్వెన్సులు ఉండవు. అయితేనేం ఆయన సినిమాలు సూపర్ హిట్ గా నిలిచాయి. అయితే తన కెరీర్ లో నే మొదటి సారి ధనుష్, నాగార్జున, రష్మిక మందన్నా తదితర స్టార్స్ తో కుబేర సినిమాను తెరకెక్కించారు శేఖర్. పైగా ఈసారి పాన్ ఇండియా రేంజ్ లో భారీ బడ్జెట్ తో ఈ సినిమాను రూపొందించారు. మొదటి నుంచి ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అందుకు తగ్గట్టుగానే రిలీజ్ కు ముందు సినిమా నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్స్, గ్లింప్స్, ట్రైలర్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయి. ఇలా భారీ అంచనాల మధ్య శుక్రవారం (జూన్ 20)న ప్రేక్షకుల ముందుకు వచ్చిన కుబేర మొదటి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకుంది. సినిమా చూసిన వారందరూ శేఖర్ కమ్ముల టేకింగ్ ను తెగ మెచ్చుకుంటున్నారు. అలాగే ధనుష్, నాగార్జున, రష్మిక ల నటనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. సామాన్యులతో పాటు పలువురు సినీ ప్రముఖులు కుబేర సినిమాను మెచ్చుకుంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అయితే కుబేర సినిమాను ఓ టాలీవుడ్ హీరో మిస్ చేసుకున్నాడని సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తోంది. అతను మరెవరో కాదు రౌడీ బాయ్ విజయ్ దేవర కొండ.కుబేర సినిమాలో ధనుష్ బిక్షగాడి పాత్రకు విమర్శకుల ప్రశంసలు లభిస్తున్నాయి. అయితే మొదట ఈ పాత్రకు మొదట టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండను తీసుకోవాలని అనుకున్నారట. శేఖర్ కమ్ములతో ఉన్న అనుబంధంతో ఈ పాత్రలో విజయ్ కు చాన్స్ ఇచ్చాడట. అయితే ఎందుకో గానీ విజయ్ పెద్దగా ఈ సినిమాపై ఇంట్రెస్ట్ చూపించలేదట. దీంతో శేఖర్ కమ్ముల ధనుష్ ను అప్రోచ్ అయ్యారట. అతను వెంటనే ఓకే చెప్పడంతో కుబేర సినిమా పట్టాలెక్కిందట. అయితే విజయ్ దేవర కొండ ఈ సినిమాను చేసి ఉంటే బాగుండేదని నెటిజన్లు అభిప్రాయ పడుతున్నారు. అయితే విజయ్ కుబేర సినిమాను రిజెక్ట్ చేశాడన్న వార్తల్లో నిజమెంతుందో తెలియాల్సి ఉంది.



## గ్రీన్ టీ మ్యాజిక్.. రెండు వారాల్లో మీ శరీరంలో కలిగే మార్పులివే..



ప్రాసెసింగ్ చేయని కామెల్లియా సినెన్సిస్ ఆకులు, మొగ్గల నుంచి గ్రీన్ టీని తయారు చేస్తారు. క్రీస్తుపూర్వం 1వ సహస్రాబ్ది చివరిలో చైనాలో ఈ పానీయం ప్రాచుర్యం పొందింది. అప్పటి నుంచి దీనికి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతారు. పారదర్శక కడుపు ఉన్న ఒక పౌరాణిక వ్యక్తి షెన్ నాంగ్, మానవ శరీరంపై టీ సానుకూల ప్రభావాలను మొదటిసారిగా గమనించినట్లు పురాతన చైనీస్ గ్రంథాలు పేర్కొంటాయి.ఆయుష్షును పెంచుతుంది..జీర్ణక్రియ, కాలేయం, ప్యాంక్రియాస్, పోషకాహార నిపుణుడు డా. జోసెఫ్ సల్హాబ్, 'ది స్టమక్ డాక్' గా 1.4 మిలియన్ల మంది ఫాలోవర్లకు సుపరిచితులు. ఆయన తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసిన వీడియోలో ప్రతిరోజూ గ్రీన్ టీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. "క్రమం తప్పకుండా గ్రీన్ టీ తాగే వారికి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది, రక్తపోటు తగ్గుతుంది, కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది, డిమెన్షియా ప్రమాదం తగ్గుతుంది. అంతేకాక, ఇది మీ ఆయుష్షును కూడా పెంచుతుంది" అని డా. సల్హాబ్ పేర్కొన్నారు. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి గ్రీన్ టీగ్రీన్ టీ జీర్ణ వ్యవస్థపై సానుకూల సూక్ష్మజీవి ప్రభావాన్ని చూపుతుంది. 2012లో జరిగిన ఒక అధ్యయనం ప్రకారం, 10-14 రోజులలోపు ఇది బిఫిడోబాక్టీరియా ఇతర ప్రయోజనకరమైన గట్ బ్యాక్టీరియాను పెంచుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను, మంటను తగ్గిస్తుంది.కాలేయ ఆరోగ్యానికి గ్రీన్ టీ

గ్రీన్ టీ "మీ కాలేయాన్ని రక్షించడంలో, ఫ్యాటీ లివర్ పురోగతిని కూడా నెమ్మదింపజేయడంలో సహాయపడుతుంది" అని డా. సల్హాబ్ వీడియోలో తెలిపారు. 2013లో ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మాలిక్యులర్ మెడిసిన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, అధిక సాంద్రత కలిగిన కాటెచిన్స్ ఉన్న గ్రీన్ టీ నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ ఉన్న రోగులలో కాలేయ కొవ్వును, మంటను మెరుగుపరుస్తుంది.

గుండె ఆరోగ్యానికి గ్రీన్ టీ'క్రమం తప్పకుండా గ్రీన్ టీ తాగే వారికి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది" అని డా. సల్హాబ్ వివరించారు. పెద్ద జనాభా అధ్యయనాలు క్రమం తప్పకుండా గ్రీన్ టీ తాగేవారిలో అన్ని కారణాల మరణాలు, కార్డియోవాస్కులర్ మరణాలు తక్కువగా ఉన్నాయని సూచిస్తున్నాయి.

ఇతర ప్రయోజనాలుగ్రీన్ టీ వినియోగం శరీరంలోని వివిధ రకాల పనితీరులను మెరుగుపరుస్తుంది. ఇది మెటబాలిక్ పరిస్థితులతో ఉన్న రోగులలో రక్తపోటు, ఇన్ఫ్లమేటరీ బయోమార్కర్లు, ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గిస్తుంది. గ్రీన్ టీలో ఉండే ఎల్-థియానైన్ అభిజ్ఞా క్షీణత, డిమెన్షియా ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

## పిల్లల భవిష్యత్తే ముఖ్యం.. ఈ ఇన్సూరెన్స్‌కు పెరుగుతున్న ఆదరణ



భారతీయ దిగ్గజ ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ బజాజ్ అలయంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఓ కీలక సర్వే నిర్వహించింది. పిక్సిస్ గ్లోబల్, క్వాల్స్.ఏఐ భాగస్వామ్యంతో చేపట్టిన 'బజాజ్ అలయంజ్ లైఫ్ ఉమెన్ టర్మ్ సర్వే' ఆసక్తికర అంశాలను వెలుగులోకి తెచ్చింది. దేశంలోని మెట్రో, ప్రథమ, ద్వితీయ శ్రేణి నగరాల నుండి వెయ్యి మందికి పైగా ఉద్యోగినులు, స్వయం ఉపాధి పొందుతున్న మహిళలు ఈ సర్వేలో పాలుపంచుకున్నారు. ఆర్థిక ప్రాధాన్యతలలో మార్పులుమహిళల ఆర్థిక ప్రాధాన్యతలలో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నట్లు సర్వే స్పష్టం చేసింది. పిల్లల భవిష్యత్తు, వారి విద్యా వ్యయాలు, ఆరోగ్యం ముఖ్యమైన అంశాలుగా మారాయి. పిల్లల భవిష్యత్తు రక్షణకు ఆర్థిక సాధనాలలో టర్మ్ ఇన్సూరెన్స్‌కు మహిళలు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆరోగ్య సంబంధిత రిస్కులపై వారిలో అవగాహన పెరిగినట్లు ఇది సూచిస్తుంది.వైద్యపరమైన అనూహ్య ఖర్చుల వల్ల తమ కుటుంబ పొదుపు తీవ్రంగా దెబ్బతింటుందని 53 శాతం మంది మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు.క్రిటికల్ ఇల్‌నెస్ కవరేజీకి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని 87 శాతం మంది పేర్కొన్నారు. తమ టర్మ్ ప్లాన్‌లో అంతర్గతంగా హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలు తప్పనిసరిగా ఉండాలని 50 శాతం మంది తెలిపారు.

పిల్లల చదువు ప్రయోజనాలు టర్మ్ ప్లాన్‌లో భాగంగా ఉండాలని మహిళలు ఆకాంక్షిస్తున్నారు. ఆర్థికంగా స్వతంత్రంగా ఉన్న మహిళలు, బీమాను కేవలం జీవిత రక్షణకు మాత్రమే పరిమితం చేయకుండా, దీర్ఘకాలిక ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి ఉపయోగపడే సాధనంగా పరిగణిస్తున్న విషయాన్ని ఈ సర్వే ధృవీకరిస్తుంది.

సర్వేలో ప్రధానాంశాలుఏదైనా అనుకోనిది జరిగితే పిల్లలకు ఆర్థిక స్థిరత్వం ఎలా కల్పించాలనేది 61 శాతం మంది మహిళల ప్రాథమిక ఆందోళన. ఆదాయ స్థిరత్వం (61%), ఆరోగ్య వ్యయాలు (53%), రిటైర్మెంట్ ప్లానింగ్ (54%), పిల్లల చదువు (57%) ప్రధాన ఆర్థిక ప్రాధాన్యతలుగా ఉన్నాయి. తమ పిల్లల ఆర్థిక భవిష్యత్తును కాపాడటానికి 46 శాతం మంది మహిళలు టర్మ్ ఇన్సూరెన్స్‌లో పెట్టుబడులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ లక్ష్య సాధనకు ఇది ఆర్థికంగా అత్యంత ముఖ్యమైన ఎంపికగా నిలుస్తుంది.టర్మ్ ఇన్సూరెన్స్‌లో 'క్రిటికల్ ఇల్‌నెస్ కవరేజీ' అత్యంత ఆకర్షణీయమైన అంశమని 87 శాతం మంది మహిళలు భావిస్తున్నారు. టర్మ్ ప్లాన్‌లో 'అంతర్గతంగా హెచ్‌ఎంఎస్, హెల్త్/సీఐ కవర్' తప్పనిసరిగా ఉండాలని 57 శాతం మంది మహిళలు కోరుకుంటున్నారు.టర్మ్ ప్లాన్‌లో 'చైల్డ్ ఇన్‌కం సెక్యూరిటీ' ఫీచర్ అత్యంత ఆకర్షణీయమైనదిగా 93 శాతం మంది మహిళలు భావిస్తున్నారు.

మహిళలు కోరుకునే ఇతర ఫీచర్లు:

జీవితంలో ముందుకెళ్లే కొద్దీ పరిస్థితులకు అనుగుణంగా కవరేజీ పెంచుకునే వెసులుబాటు, మెచ్యూరిటీ బెనిఫిట్స్ కావాలని 51 శాతం మందిఆశిస్తున్నారు. టర్మ్ ప్లాన్లలో పిల్లల చదువుపరంగా ఆర్థిక ప్రయోజనాలు తప్పనిసరిగా ఉండాలని 33 శాతం మంది తల్లులు కోరుకుంటున్నారు. అత్యధిక లైఫ్ కవరేజీ ఉన్న టర్మ్ ప్లాన్‌లు కావాలని 28 శాతం మంది మహిళలు ఆకాంక్షిస్తున్నారు.

టర్మ్ ప్లాన్లలో లోపాలు:కవరేజీని సవరించుకునే వెసులుబాటు లేకపోవడం, మెచ్యూరిటీ ప్రయోజనాలు లేకపోవడం, క్లెయిమ్ ప్రక్రియలు సంక్లిష్టంగా ఉండటం ప్రధాన నిరోధకాలుగా ఉన్నాయని మహిళలు తెలిపారు. ప్రీమియంలు అందుబాటు స్థాయిలో ఉండాలని, హెల్త్/సీఐ కవరేజీ రైడర్లు కావాలని అత్యధికంగా కోరుకుంటున్నారు.

## ధోని, విరాట్‌ల సరసన శుభ్మన్ గిల్.. సక్సెస్ ఫుల్ కెప్టెన్‌గా మారే ఛాన్స్..

రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత, శుభ్‌మన్ గిల్‌ను భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్‌గా నియమించారు. ఈసారి గిల్ నాయకత్వంలో, భారత జట్టు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ లేకుండా ఇంగ్లాండ్‌తో పోటీ పడనుంది. ఈ అనుభవజ్ఞులైన ఆటగాళ్లు జట్టులో లేకపోవడం కొత్త కెప్టెన్‌పై ఒత్తిడిని పెంచుతోంది. కానీ అతను దాని గురించి పెద్దగా ఆందోళన చెందడం లేదు. అతను యువ ఆటగాళ్లపై పూర్తి నమ్మకం కలిగి ఉన్నాడు. దీంతో పాటు మరొక యాదృచ్ఛికం ఉంది. దాని కారణంగా గిల్ విజయవంతమైన కెప్టెన్‌గా మారగలడు. ఇది గతంలో మహేంద్ర సింగ్ ధోని, విరాట్ కోహ్లీ విషయంలో జరిగింది. ఇప్పుడు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ విషయంలో కూడా అదే యాదృచ్ఛికం జరగబోతోంది.ఆ యాదృచ్ఛికం ఏమిటంటే? 2020లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచ్ ద్వారా అరంగేట్రం చేసిన శుభగన్ గిల్ ఇప్పటివరకు టీం ఇండియా తరపున 32 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. తన కెరీర్‌లో 33వ మ్యాచ్‌లో అతను టీం ఇండియాకు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. అంతకుముందు, మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లీ 32 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన తర్వాత 33వ మ్యాచ్‌లో కూడా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించారు. నేడు వారిద్దరూ భారత జట్టుకు అత్యంత విజయవంతమైన కెప్టెన్ల జాబితాలో చేరారు.ఇప్పుడు ఈ యాదృచ్ఛికం శుభ్‌మన్ గిల్ విషయంలో కూడా జరిగింది. అటువంటి పరిస్థితిలో, అతను విజయవంతమైన కెప్టెన్‌గా కూడా మారగలడు. కానీ, ఇందుకోసం ఆటగాళ్లను బాగా రాణించేలా ప్రేరేపించాల్సి ఉంటుంది. దీంతో పాటు, అతను స్వయంగా బ్యాట్‌తో భారీగా పరుగులు సాధించాల్సి ఉంటుంది. శుభ్‌మన్ గిల్ 32 టెస్ట్ మ్యాచ్‌ల్లో 35.05 సగటుతో 1893 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు, 7 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. గతంలో, విరాట్ కోహ్లీ, మహేంద్ర సింగ్ ధోని నాయకత్వంలో టీం ఇండియా అద్భుతంగా రాణించింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..